బీఆర్ఎస్ పాలనతోనే అభివృద్ధి

- బెల్లంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య
- బీఆర్ఎస్‌లో చేరిన లింగాలవాసులు

బెల్లంపల్లి :పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

కాసిపేట : ధర్మారావుపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బెల్లంపల్లి, నవంబర్ 6: బీఆర్ఎస్ పాలనతోనే రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగుతుందని, ప్రజలు మరో సారి సీఎం కేసీఆర్ సర్కార్‌ను ఆశీర్వదించాలని బెల్లంపల్లి బీఆర్ అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కోరారు. తెలిపారు. కన్నెపల్లి మండలం లింగాల గ్రామానికి చెందిన ఇతర పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో ప్రత్యేక కార్యక్రమంలో వారికి కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ సంక్షేమ, అభివృద్ధి పథకాలను చూసి రాష్ట్రం మరింత అభివృద్ధి చెందడానికి వివిధ పార్టీల నాయకులు పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో పెద్ద ఎత్తున చేరుతుండడంతో పార్టీ మరింతగా బలోపేతం అవుతోందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగేందుకే భయపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోషాగౌడ్, నాయకులు మధుకర్ గౌడ్, రాజాగౌడ్, వెంకటేశ్, రమేశ్, శేఖర్, సంతోష్, అంజన్న, చీడం మధుకర్, శంకర్‌గౌడ్, మల్లయ్య, శ్రీకాంత్, రాజేశ్, కన్నెపల్లి మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు న్నారు.

కాసిపేట : బొట్టు పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న నాయకురాలు

ఇంటింటా బీఆర్ఎస్ నాయకల ప్రచారం

కాసిపేట, నవంబర్ 6 :కాసిపేట మండలంలోని ధర్మారావుపేటలో బెల్లంపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగు మంజులారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, పథకాల అమలుపై ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు ఓటు వేయాలని మహిళలకు బొట్టు పెట్టి కోరారు. ఇప్పటికే అభివృద్ధి చేసుకున్నామని, మరో సారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించి మరింత అభివృద్ధి చేసుకుందామని మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగు మంజులారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డి, బాణాల సత్యనారాయణ, జలపతిరెడ్డి, అల్లంల చంద్రయ్య, లచ్చన్న, పడాల మల్లేశ్, బాషవేణి అరవింద్, బరిగెల రాజమౌళి, చంటి, అరవింద్ తదితరులు న్నారు.

ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరామర్శ...

కాసిపేటలో బీఆర్ఎస్ నాయకుడు అక్కెపల్లి బుగ్గ రాజు తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళ్లర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులున్నారు.

కాసిపేట : బుగ్గ రాజును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య

సాలేగూడలో కుమ్రం భీం వర్ధంతి

సాలేగూడలో కుమ్రం భీం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కాసిపేట, నవంబర్ 6 : కాసిపేట మండలంలోని సాలేగూడ గ్రామంలో సోమవారం కుమ్రం భీం 83వ వర్ధంతిని ఆదివాసీ సాలేగూడ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్రం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, మడావి అనంతరావు, సర్పంచ్ ఆడె జంగు, పెంద్రం హన్మంతు, నిర్వాహణ కమిటీ అధ్యక్షుడు సిడం గణపతి, రాయిసెంటర్ అధ్యక్షుడు రాయిసిడం జంగు, ఉపమేడి కుమ్రం జనార్దోన్, వెడ్మ కిషన్, మడావి వెంకటేశ్, పెంద్రం శంకర్, పెంద్రం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో కళా ఉత్సవ పోటీలు

ఎంపికైన విద్యార్థులతో ఎంఈవో

తాండూర్, నవంబర్ 6 : జిల్లా విద్యాశాఖ ఆదేశాల ప్రకారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం మండల స్థాయి కళా ఉత్సవ పోటీలను మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ పోటీలలో తాండూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో శాస్త్రీయ నృత్యంలో వి అంజలి, పదవ తరగతి (తాండూర్ జడ్పీహెచ్ఎస్), జానపద నృత్యంలో టీ కీర్తన, 9వ తరగతి (కేజీబీవీ తాండూర్), బీ కార్తికేయ, పదవ తరగతి (విద్యా భారతి తాండూర్), శాస్త్రీయ సంగీతంలో వీ శృతి, సీనియర్ ఇంటర్ (కేజీబీవీ తాండూర్), జానపద సంగీతంలో ఎం అమూల్య, పదవ తరగతి (జడ్పీహెచ్ఎస్ తాండూర్), ఎస్ సిద్ధార్థ, 9వ తరగతి (విద్యా భారతి హైస్కూల్ తాండూర్), డ్రామా పోటీల్లో ఆర్ కార్తీక్, 9వ తరగతి (విద్యా భారతి), వాయిద్య సంగీతంలో ఎస్ భరత్, పదవ తరగతి (జడ్పీహెచ్ఎస్ తాండూర్), ఎం దినేశ్, పదవ తరగతి (విద్యా భారతి), చిత్రలేఖనంలో బీ బృందా, కీర్తన, ఉదయ్ కిరణ్ (విద్యా భారతి తాండూర్), వీ రుషిత్ (జడ్పీహెచ్ఎస్ తాండూర్), సంప్రదాయ బొమ్మలు పోటీల్లో వీ సుశ్రీమ, పదవ తరగతి (కేజీబీవీ తాండూర్) విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈవో ప్రభాకర్ తెలిపారు. అదే విధంగా మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఈ నెల 9, 10 తేదీల్లో మంచిర్యాలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుమన చైతన్య, మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీ నాగరాజు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థిని

కరాటే పోటీల్లో ప్రతిభ

సీసీసీ నస్పూర్, నవంబర్ 6: రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో సీసీసీ నస్పూర్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ కబనర్చి బహుమతులు సాధించారు. ఈ నెల 5న స్టార్ టైగర్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో రాష్ట్ర స్థాయి కరాటే, కూంగ్‌ఫూ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో సీసీసీ నస్పూర్ బ్రిలియంట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రమాకాంత్, అబ్దుల్, ఆశ్రిత్ టీం కటాస్ విభాగంలో ప్రథమ స్థానంలో గెలుపొందగా, రాకేశ్, హిల్‌నాథ్‌లు ద్వితీయ స్థానంలో నిలిచారు. అత్యంత ప్రతిభతో బహుమతులు సాధించిన వీరిని పాఠశాల చైర్మన్ సిరిపురం సత్యనారాయణ, ఇన్‌చార్జి సారిక, కవిత, కరాటే మాస్టర్ రంగ రమేశ్ అభినందించారు.

అథ్లెటిక్ స్టేట్ కోచ్‌గా జిల్లా వాసి

మంచిర్యాల అర్బన్, నవంబర్ 6 : ఈ నెల ఏడవ తేదీ నుంచి పదవ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలో జరిగే జూనియర్ నేషనల్ అథ్లెటిక్ మీట్‌కు తెలంగాణ రాష్ట్ర కోచ్‌గా జిల్లా వాసి ఎంపికయ్యారు. పట్టణంలోని జాఫర్ నగర్ సాయిబాబా టెంపుల్ వద్ద నివాసముండే రాజేశ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో అథ్లెటిక్ కోచ్‌గా పని చేస్తున్నారు. జిల్లా వాసికి రాష్ట్ర జట్టు కోచ్‌గా అవకాశం రావడంపై క్రీడాకారులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

అచ్చలాపూర్‌లో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్

తాండూర్, నవంబర్ 6 : పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు సక్రమంగా చేపట్టాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ కార్యదర్శులను, సిబ్బందిని ఆదేశించారు. ఏరియా ఆఫీసర్స్ యాప్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా సోమవారం అచ్చలాపూర్ గ్రామపంచాయతీని ఆయన తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ రోజు వచ్చే అధికారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని పలు సూచనలు చేశారు. నర్సరీ పనులపై సూచనలు చేశారు. మల్టీ లేయర్ అవెన్యూ ప్లాంటేషన్, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, బృహత్ పల్లె ప్రకృతి వనం, మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన కాంపౌండ్‌వాల్, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులు, పారిశుధ్య పనులు పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఆయన వెంట అచ్చలాపూర్ పంచాయతీ కార్యదర్శి క్రాంతికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ వాసుదేవ్ ఉన్నారు.

పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలి

తాండూర్, నవంబర్ 6 : మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలని ఎంపీవో సత్యనారాయణ కార్యదర్శులను ఆదేశించారు.మోబైల్ ఆప్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా తాండూర్ గ్రామపంచాయతీని సోమవారం ఎంపీవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య పనులు, చెత్తా చెదారం తొలగింపు, సెగ్రిగేషన్ షెడ్డు నిర్వహణ, కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ఈ నెల చివరి వరకు ఇంటి పన్నులు వంద శాతం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని, వాటర్ ట్యాంక్‌లను క్లీనింగ్ చేసి రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎలక్షన్ కోడ్ ఉన్న దృష్ట్యా కోడ్ అమలు పరచాలని, పోలింగ్ స్టేషన్‌లలో శానిటేషన్ చేపట్టాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి కే తపాస్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

నేడు వాలీబాల్ ఎంపిక పోటీలు

బెల్లంపల్లి, నవంబర్ 6:స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 ఆధ్వర్యంలో బాలబాలికలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను మంగళవారం బెల్లంపల్లి సీవోఈ లో నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బాబురావు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ఇంటర్ చదువుతున్న బాలురు సీవోఈ పీడీ వామన్, బాలికలు రెసిడెన్షియల్ బాలికల పీడీ రాధారాణిని సంప్రదించాలని సూచించారు. ఆసక్తి గల బాలబాలికలు ఉదయం 11 గంటలకు రిపోర్టు చేయాలని సూచించారు.

సస్యరక్షణ చర్యలు పాటించాలి

- తాండూర్ ఏవో కిరణ్మయి

కొమ్ముగూడెంలో సలహాలు, సూచనలు చేస్తున్న ఏవో కిరణ్మయి

తాండూర్, నవంబర్ 6 : వ్యవసాయాధికారులు అందించే సలహాలు, సూచనలు పాటించి తమ పంటలను కాపాడుకోవాలని మండల వ్యవసాయాధికారి గాదర్ల కిరణ్మయి రైతులకు సూచించారు. మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో గల వరి పొలాలను సోమవారం ఏవో కిరణ్మయి వ్యవసాయ విస్తరణ అధికారి వి ధన లక్ష్మి, రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. వరిలో సుడిదోమ పురుగు ఉధృతి గమనించినట్లు తెలిపారు. ఇది వరి కంకులు ఏర్పడే దశలో పంటను ఆశిస్తుంది. పంట లేత పసుపు రంగుకు మారుతున్నదని, సుడులుగా మారి పంట ఎండినట్లు కనబడుతుందని తెలిపారు. పొలాన్ని తరచు ఆరబెట్టాలి. నత్రజని ఎరువులను సిఫారసు మేరకే వేయాలి. సింథటిక్ పైరిథ్రాయిడ్స్ మందులను వాడితే పురుగు ఉధృతి అధికమవుతుంది. తొలి దశలోఎసిఫేట్ 75 ఎస్‌పీ 1.5గా లేదా ఇతపెన్ ప్రాక్స్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఉధృతి అధికమైనప్పుడు బ్యుప్రొఫిజిన్ 1.6 మి.లీ లేదా ఇమిడాక్లోప్రిడ్, ఎథిప్రోల్ 0.25 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పొలంలో ప్రతి 2. మీటర్లకు కలిపి 20 సెం. మీ కాలిబాటను వదలాలని తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ముత్యంపల్లి విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం వెంకటేశ్వర స్వామి, ఉపాధ్యాయులు

కాసిపేట, నవంబర్ 6 : కాసిపేట మండలంలోని ముత్యంపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి సైన్స్ డ్రామా కాంపిటేషన్‌లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 2023-24ను ప్రభుత్వం మిల్లెట్ ఇయర్‌గా ప్రకటించిన సందర్భంగా ఇచ్చిన అంశాలలో మిల్లెట్స్ మన ఆహారం అంశాన్ని తీసుకొని ప్రచార యుద్ధం అనే సైన్స్ నాటిక ప్రదర్శించి ముత్యంపల్లి విద్యార్థులు ఆకర్షించారు. ఈ నాటికలో ముత్యంపల్లి విద్యార్థులు అక్షయ, రమ, బిందు ప్రియ, సాగర్, నరేందర్, ఐశ్వర్య, అఖిల, వినయ్, లక్ష్మణ్ విద్యార్థులు పాల్గొని ప్రథమ స్థానింలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వీరు ఈ నెల 8న ఎస్ఈఆర్టీలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్నారు. వీరిని డీఈవో యాదయ్య, ఎంఈవో వాసాల ప్రభాకర్ , హెచ్ఎం వెంకటేశ్వర స్వామి, ఉపాధ్యాయులు అభినందించారు. గైడ్ టీచర్ శాంకరిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుష్పలత, పల్లె కృష్ణ గోపాల్‌రావు, మాధవీలత, విద్యార్థులున్నారు.